నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, బుధవారం 24 జనవరి 2024 | MAHABUBNAGAR NARAYANPET

అయోధ్యలో రామమందిరంప్రారంభోత్సవ అనంతరంచేప ట్టిన పూజలో మక్తల్‌కుచెం దిన వేద విద్వాంసులురా ఘవేంద్రఆ చార్యులు పాల్గొన్నారు. హంపీ పీఠంలో వేద విద్యను అభ్య సించినరాఘ వేంద్ర..అయో ధ్యలోమ ంగళ వారంని ర్వహించినమ ండలోత్సవంలో భాగం గా తొలి పూజా కార్యక్రమాన్నిని ర్వహించారు. అయితే, అయోధ్యలో 41 రోజులపాటు జరిగే కార్యక్రమంలోరాఘ వేంద్రపా ల్గొని పూజలు నిర్వహించడంపైమ క్తల్‌కుచెం దినప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– మక్తల్ టౌన్, జనవరి 23

నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నేతాజీ సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూర్, జనవరి 23 : స్వాతంత్ర్య పోరాటం లో నేతాజీ సేవలు మరువలేనివని, ఆయనను యు వత ఆదర్శంగా తీసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నా రు. మంగళవారం అలంపూర్‌లోని బ్రాహ్మణవీధి లో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నేతాజీ జ యంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై నేతాజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసి మొట్టమొదటి సారి జై హింద్ అనే నినాదం ఇచ్చిన వారు నేతాజీ అన్నా రు. అప్పట్లోనే ఎన్నో పదవులను త్యాగంచేసి దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. దేశ నాయకుల్లో మరణం లేని వ్యక్తిగా చరిత్రకెక్కారన్నారు. యువత నేటి సమాజంలో నేతాజీ అడుగుజాడల్లో నడవా ల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు చి న్నారుల కూచిపూడి నృత్యం, సాంస్కృతిక కార్యక్ర మాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడు మాధవ రాయుడు ఆధ్వర్యంలో మాంటిస్సోరి విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకున్నది. ఈ సంద ర్భంగా నేతాజీ ఫ్రెండ్స్ సేవా సమితి అధ్యక్ష, కార్య దర్శులు ఆనంద్‌శర్మ, వెంకట్రామయ్యశెట్టి, జాగృతి సాహితీ జిల్లా కన్వీనర్ ఇల్లూరి వెంకట్రామయ్యశె ట్టిని అతిథులు అభినందించగా నిర్వాహకులు ఎ మ్మెల్యే, ఎమ్మెల్సీలను సన్మానించారు. కార్యక్రమం లో నేతాజీ ఫ్రెండ్స్ సేవా సమితి సభ్యులు సూరి బాబు, శివప్రసాద్, మల్లికార్జున్, మధుతోపాటు బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి..

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొనసాగతున్న ప్ర సాద్ స్కీం పనుల్లో వేగం పెంచి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడు, ఎమ్మెల్సీ చల్లా అన్నారు. అలంపూర్ క్షేత్రంలో రూ.36 కోట్లతో కొనసాగుతున్న పనులను వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భం గా వారు డీఈ ధన్‌రాజ్, ఏఈ రామకృష్ణను పనుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి తో మాట్లాడి పనులు వేగవంతం చేసేందుకు చర్య లు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. వారి వెం ట ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్ని కృష్ణయ్య నాయుడు, ఆలయ ధర్మకర్తలు ఉన్నారు.

ఆధార్ అప్‌డేట్ కోసం వచ్చా..

మాది కొత్తకోట. ఆధార్ అప్‌డేట్ కోసం గద్వాలకు వచ్చాం. అయితే లబ్ధిదారు లు ఎక్కువగా ఉండడం మొదట వచ్చిన 50మంది కి మాత్రమే ఆధార్ అప్‌డే ట్స్ చేస్తామని చెప్పడంతో సమయం అయిపోయిం ది. ఏమి చేయలేక ఇక్కడే ఉండిపోయాం. ఉదయం వరుసలో నిలబడితే తమ వంతు వస్తుందని రాత్రి చలిలో ఇక్కడే పడుకున్నాం. ఇన్ని ఇబ్బందులు ఎప్పుడూ పడలేదు. ప్రభుత్వం సెంటర్లు పెంచితే బాగుండేది.

- లక్ష్మీదేవి, కొత్తకోట

ఇబ్బందులు పడుతున్నాం..

ప్రస్తుత ప్రభుత్వాలు ప్ర తి పథకానికి ఆధార్ లింక్ చేయడంతో తప్పని పరిస్థి తిలో ఆధార్ అప్‌డేట్ చే యించుకోవాల్సి వస్తుంది. మా వద్ద సెంటర్లు తక్కు వగా ఉన్నాయని ఇక్కడికి వస్తే ఇక్కడా అదే పరిస్థితి. ప్రతి సెంటర్ దగ్గర వంద కు పైగా లబ్ధిదారులు ఉం టున్నారు. మొదట దరఖా స్తు ఇచ్చిన వారిదే ఆధార్ అప్‌డేట్ చేస్తున్నారు. అం దుకోసం మొదట దరఖాస్తులు ఇవ్వడానికి రాత్రి ఇ క్కడే ఉన్నాం. ఈ రోజైనా మా పని అయిపోతుందో లేదో. రేషన్ దుకాణానికి వెళితే పిల్లలది ఆధార్ అప్ డేట్ అడుగుతుంది. చేయకపోతే రేషన్ రాదని భయ పెడుతున్నారు.

- రమేశ్, అయిజ

ఆధార్ సెంటర్ వద్దే పళ్లు తోముతున్న ప్రజలు

గద్వాల జిల్లా కేంద్రలోని ఆధార్ సెంటర్ వద్ద ఉదయం నుంచే బారులుదీరిన ప్రజలు

ఆధార్ అవస్థలు

- అప్‌డేట్ కోసం గంటల తరబడి పడిగాపులు
- రోజుకు 50 మందికి మాత్రమే ప్రక్రియ
- మేరా నెంబర్ కబ్ ఆయేగా అంటూ ఎదురుచూపులు
- అందినకాడికి దోచుకుంటున్న నిర్వాహకులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- సెంటర్లు పెంచాలని అధికారులకు వేడుకోలు

గద్వాల, జనవరి 23 : ప్రతి సంక్షేమ పథకంతోపా టు రేషన్, బ్యాంకు ఖాతా, పాన్‌కార్డు, భూములు, ప్లా ట్ల రిజిస్ట్రేషన్, హెల్త్‌కార్డు ఇలా ప్రతి దానికి ఆధార్ త ప్పనిసరి కావడంతో దానిని పొందడానికి లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఆధార్ అన్నింటికీ లింక్ ఉండడంతో ప్రతి ఒక్కరికీ ఆధార్ తప్పనిసరి అ య్యింది. గత ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న ఆధార్ కా ర్డులతో ఏదైనా పథకానికి అనుసంధానం చేయడానికి వెళితే అది పని చేయకపోవడంతో దానిని అప్‌డేట్ చే సుకోవడానికి లబ్ధిదారులు ఆధార్ సెంటర్ల దగ్గరకు వస్తే అక్కడ సెంటర్లన్నీ లబ్ధిదారులతో కిటకిట లాడుతుండ డంతో గంటల కొద్ది వేచి ఉన్నా ప్రజలకు పని అయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం రేషన్ బియ్యానికి సంబంధించి లబ్ధిదారులు ఆధార్ తీసుకొని దుకాణాలకు వెళితే అక్కడ లబ్ధిదారుల వివరాలు చూపడం లేదు. చిన్నా రులకైతే ఆధార్ అప్‌డేట్ చేసుకుంటేనే బియ్యం వస్తుం డడంతో రెండు నెలలుగా ఆధార్ అప్‌డేట్ కోసం లబ్ధి దారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఆరు గ్యా రెంటీలైనా బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇతర వాటికి ఆధార్ తప్పనిసరి చేయడంతో అందరూ ఆధార్ సెంట ర్ల దగ్గర పడిగాపులు గాస్తున్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో మూడు ఆధార్ సెంటర్లు మాత్రమే ఉండ డంతో వాటి దగ్గర ఉదయం ఆరు నుంచి రాత్రి 9 గం టల వరకు ఆధార్ అప్‌డేట్ కోసం అక్కడే ప్రతి సెంటర్ వద్ద వందకు పైగా లబ్ధిదారులు సెంటర్ల వద్ద పడిగా పులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రా ల్లో రద్దీ ఎక్కువగా ఉండడంతో లబ్ధిదారులు జిల్లాకేం ద్రానికి వస్తే ఇక్కడ అదే పరిస్థితి కనిపిస్తున్నది. దీనికి తోడు ప్రతి ఆధార్ సెంటర్‌లో నిత్యం 50 మందికి మిం చి అప్‌డేట్ కాకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుత పరిస్థి తిలో ప్రభుత్వం తాత్కాలికంగానైనా ప్రభుత్వ పరిధిలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు డి మాండ్ చేస్తున్నారు. ఆధార్ సెంటర్ల వద్ద సందులో సడే మియా అన్నట్లు తమ అవసరాలను ఆసరాగా చేసు కుంటున్న నిర్వాహకులు ప్రతి ఆధార్ అప్‌డేట్ కోసం రూ.100 వసూలు చేస్తున్నట్లు లబ్ధిదారులు వాపోతు న్నారు. అత్యవసరంగా చేయాలంటే మరింత చేతివా టం ప్రదర్శిస్తున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. జో గుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆధార్ అప్‌డేట్ కో సం అయిజ, వనపర్తి జిల్లా కొత్తకోట తదితర ప్రాంతా ల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి ఇక్కడే నిద్రించి ఉద యం లేచి వరుసలో నిలబడుతున్నారు. ఆధార్ కష్టా లకు ప్రభుత్వం చెక్‌పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బాధితకు టుంబానికి సీఎం సహాయనిధిఎల్ వోసీఅం దజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జనవరి 23 : ప్రభుత్వం పేదలకు అం దించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గట్టు మం డలం ఇందువాసి గ్రామానికి చెందిన శారదమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్షాయాభైవేల ఎల్‌వోసీని మంగ ళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకోలేని పరిస్థి తిలో ఉన్న వారు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే వైద్యఖర్చులకు అవసరమైన డబ్బును సీఎం సహాయనిధి ద్వారా అందిస్తారన్నారు. అనం తరం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోషియేషన్ నూతన సంవ త్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కృష్ణారెడ్డి, విష్ణు, తిక్కన్న, శ్రీనివాస్‌రెడ్డి, రవి, నోడల్ అధికారి హృద యరాజు, ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపకులు కురు మూర్తి, కలీముల్లా, వెంకటకృష్ణారెడ్డి, మహేందర్, రాజేందర్, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరగిరిగూడెంలో చెంచుల ఇండ్ల ముందు ఉన్న పుట్టీలు

పుట్టీలు సరే.. వలలేవీ?

- చేపల వేటే చెంచుల జీవనాధారం
- పుట్టీలిచ్చి చేతులు దులుపుకొన్న వైనం
- నిరుపయోగంగా అమరగిరి కోల్డ్ స్టోరేజీ
- ఐటీడీఏ అధికారుల తీరుతో విసిగిపోతున్న గిరిజనం

కొల్లాపూర్, జనవరి 23 : శ్రీశైలం బ్యాక్ వాటర్ కృ ష్ణానదిలో చేపల వేటే జీవనాధారమైన నల్లమల చెం చులు తాము పట్టిన చేపలు దళారుల శ్రమదోపిడీకి గురి కాకుండా గతంలో కేసీఆర్ సర్కారు చర్యలు చేపట్టింది. పట్టిన చేపలను దళారులకు విక్రయించకుండా చెంచులే యజమానులుగా నేరుగా హైదరాబాద్‌తోపాటు ఇతర పట్టణాలకు తరలించి విక్రయించే వెసులుబాటు కల్పిం చింది. అయితే ఐటీడీఏ అధికారుల నిర్వాకం మూలం గా గత సర్కారు ఆశయానికి తూట్లు పొడిచారు. నల్లమ లలోని శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణానదిలో చేపల వేటే ప్రధాన ఆధారంగా జీవిస్తున్న కొల్లాపూర్ మండలం అమరగిరిగూడెం గిరిపుత్రుల జీవితాల్లో వెలుగు నింపా ల్సిన ఐటీడీఏ అధికారుల నిర్వాకంతో ఉపాధి లేక తం డ్లాడుతున్నారు. నదిలోకి వెళ్లి చేపలు పట్టుకోవడానికి మొక్కుబడిగా మచ్చుకు కొన్ని పుట్టీలిచ్చారు. కానీ న దిలో చేపలను పట్టుకోవడానికి వలలు ఇవ్వడం మరిచి పోయారు. అమరగిరి గూడెంలో 44చెంచు కుటుంబా లు నదిలో చేపల వేటపైనే ఆధారపడి జీవనం కొనసాగి స్తున్నారు. ఐటీడీఏ నుంచి మంజూరైన 44 మంది చెం చులకుగానూ 23 మందికి అధికారులు పుట్టీలు ఇ చ్చారు. అవి చెంచుల ఇండ్ల ముంగిట మూడు నెలలుగా వినియోగంలో లేకుండా ఉన్నాయి. ఇంకా 21మందికి పుట్టీలు, ఒక మరబోటు రావాలి. అంతే కాకుండా ఒక్కొక్కరికీ 30కిలోల నైలాన్ వలలు ఐటీడీఏ నుంచి పూర్తిగా అందాలి. కానీ గత కొన్ని నెలల నుంచి చెంచు లకు చేపలు పట్టే సామగ్రి రాక కోసం నిరీక్షిస్తున్నారు. అయితే సమీపంలోని అడవుల్లో లభించే అటవీ ఉత్ప త్తుల సేకరించుకునేందుకు వెళ్లాలన్నా అటవీ అధికా రులు అడ్డుకుంటున్నారని చెంచులు ఆరోపిస్తున్నారు.

రూ.31లక్షలు మట్టిపాలు..

అమరగిరిగూడెం చెంచుల జీవనోపాధి కోసం ఐటీ డీఏ అధికారులు రూ.31లక్షల వ్యయంతో ఒక ప్రాజె క్టును చేపట్టారు. ఇందులో ఐటీడీఏ వాటా ధనం రూ. 21 లక్షలు, స్థానిక బ్యాంకు ద్వారా రూ.10 లక్షలతో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. చెంచులు పట్టిన చేపలు నిల్వ చేసుకోవడానికి అమరగిరి గూడెంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోల్ట్ స్టోరేజ్ నిర్మాణం చేశారు. ప్రస్తుతం అది వినియోగంలో లేక నిరుపయోగంగా మారింది. మార్కెట్‌లో చేపల ధరలు ఎక్కడ అధికంగా పలికితే హైదరాబాద్ లాంటి నగరాలకు చేపలను చేరవే సేందుకుగానూ చెంచులకు బొలెరో వాహనాన్ని సమ కూర్చాలి. కానీ ఇప్పటి వరకు వాహనం అతీగతీ లేదని గిరిపుత్రులు వాపోతున్నారు.

ఇదే తరహాలో ఎల్లూరు చెంచుగూడెంలో కూడా ప్రాజెక్టును చేపట్టారు. కానీ ఇప్పటి వరకు రెండు చోట్ల అమలు కావడం లేదని ఆయా గూడెం చెంచులు ఆరో పిస్తున్నారు. ఐటీడీఏ అధికారులు చిత్తశుద్ధితో చెంచుల కు చేపలు పట్టేందుకు కావల్సిన సామగ్రిని పూర్తి స్థా యిలో పంపిణీ చేసి ఈ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన అమలు చేయకపోవడంతో ఉపాధిలేక తండ్లాడుతున్నా రు. వలలు ఉన్నా కొందరు చెంచులు నదిలో పట్టే చేప లను స్థానిక దళారులకు మొక్కుబడి ధరలకు విక్రయిం చి తమ పిల్లాజెల్లలను పోషించుకోవాల్సి వస్తుందని పలువురు గిరిపుత్రులు వాపోతున్నారు.

వలలు, పుట్టీలు అందరికీ చేరాలి

ఐటీడీఏ అధికారులు చొరవ తీసుకొని నదిలో చే పలు పట్టేందుకు కావల్సిన పనిముట్లను పూర్తి స్థాయి లో పంపిణీ చేసి మాకు జీ వనోపాధి చూపాలి. అమ రగిరి గూడెంలో 44మంది కి వలలు, పుట్టీలు (ఒకటి మరబోటు సామూహికం గా) మంజూరైతే 23 మం దికి మాత్రమే పుట్టీలు ఇ చ్చారు. మిగతా 21 మందికి పుట్టీలు, అందరికీ వల లు అందాలి. అవి ఎప్పుడోస్తాయోనని కొండకు ఎదు రుచూస్తున్నట్లుంది. ఉన్నతాధికారులు స్పందించి పు ట్టీలు, వలలు అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

- కుర్మయ్య, గిరిజనుడు, అమరగిరి గూడెం

పనిముట్లు త్వరగా అందించాలి

ఐటీడీఏ అధికారులు అందరికీ పుట్టీలు, వలలు అందజేయాలి. వేసవి ఎం డలు రాకముందే కృష్ణాన దిలో నీరు లోపలికి పోతు న్నాయి. మాకు పనిముట్లు తొందరగా ఇస్తే చేపలు ప ట్టుకొని బతుకుతాం. గత రెండు నెలలుగా కూలీ ప నులు లేకపోవడంతో పూ ట గడవడం కూడా కష్టం గా మారింది. అడవిలో ఉన్నందుకు చేపల వేటే మా కు జీవనాధారం. జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.

- కృష్ణయ్య, గిరిజనుడు, అమరగిరి గూడెం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కార్యకర్తలు అధైర్యపడొద్దు..

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, జనవరి 23 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓట మి పాలయ్యామని ఎవరూ అధైర్యపడొద్దని.. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ము ఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అభిలాష్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజలు ఇబ్బం దులు పడే అవకాశముందన్నారు. కేసీఆర్ ప్రభు త్వంలో మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చే యడం జరిగిందని.. మరింత అభివృద్ధి కోసం అనేక పనులను మంజూరు చేయించామని వాటిని ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశా రు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నం దున రైతులకు ఇబ్బందులు కలుగకుండా నీటి విని యోగం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి వంద రోజుల సమయం ఇచ్చామని, ఆ లోపు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- భర్త మృతి, భార్యకు గాయాలు

నాగర్‌కర్నూల్, జనవరి 23 : నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని మెడికల్ కళాశాల ఎదురుగా మంగళవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొన్న ఘటనలో భర్త మృతి చెం దగా, భార్య తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన మేరకు బిజినేపల్లి మండలం లింగసా నిపల్లికి చెందిన భార్యాభర్తలు తిరుమలేశ్, లక్ష్మి నాగర్‌కర్నూల్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తిరు మలేశ్ (28) అక్కడికక్కడే మృతి చెందగా, భా ర్య లక్ష్మి తీవ్రంగా గాయపడింది. దీంతో స్థాని కులు ఆమెను నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖా నకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేందర్ వెల్లడించారు.

నూతనసిల బస్‌పై పీయూలో అవగాహన

పాలమూరు, జనవరి 23 : పీయూ పరిధిలోని బీఎడ్ కళాశాల అధ్యాపకులకు మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు రామకృష్ణ, మృణాళిని, శంకర్ నూతన సిలబ స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీయూ వీసీ లక్ష్మీ కాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజమంగతాయారు, విశ్వనాథ్, మధు సూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరగిరి గూడెంలో నిరుపయోగంగా ఉన్న కోల్ట్‌స్టోరేజ్ షెడ్డు

కందులు @ రూ.9,719

జడ్చర్ల, జనవరి 23 : బాదేపల్లి వ్యవసాయ మా ర్కెట్‌లో రోజురోజుకూ కందుల ధరలు పెరుగుతూ నే ఉన్నాయి. మంగళవారం అత్యధికంగా క్వింటా రూ.9,719 ధర పలికింది. 176 క్వింటాళ్ల కందు లు అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ. 9,719, కనిష్ఠంగా రూ.8,459, మధ్యస్తంగా రూ. 9,140 ధర పలికింది. 57 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం రాగా గరిష్ఠంగా రూ.3,065, కని ష్ఠంగా రూ.3,031, మధ్యస్తంగా రూ.3,065 ధర వచ్చింది. 6.141 క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.7,189, కనిష్ఠంగా రూ.3,302, మధ్యస్తంగా రూ.6,841 ధర లభిం చింది. క్వింటా మినుములు అమ్మకానికి రాగా గరి ష్ఠంగా రూ.6,480 ధర పలికింది. బెబ్బర్లు క్వింటా అమ్మకానికి రాగా గరిష్ఠంగా రూ.7,150 ధర పలి కినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

హైనా దాడిలో కుక్కలు మృతి

లింగాల, జనవరి 23 : హైనా దాడిలో రెండు పెంపుడు కుక్కలు మృతి చెందిన ఘటన మండలం లోని అవుసలికుంట శివారులోని వ్యవసాయ పొలంలో సోమవారం రాత్రి చోటుచేసుకున్నది. అవుసలికుంటకు చెందిన బోయ బాలస్వామి పొలంలో వేరుశనగ పంటను సాగు చేశాడు. అడవి పందుల బెడద తాళలేక కాపలాగా పెంపుడు కుక్క లను పొలంలో కట్టేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారుజా మున పొలానికి వచ్చి చూడగా, రెండు కుక్కలు చని పోయాయి. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా, వారు పరిశీలించారు. కుక్కలపై హైనా దాడి చేసి చంపినట్లు నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికా రులు సూచించారు.